పారితోషికాలన్నీ సకారణమైనవీ, సంతోషం కలిగించేవీ కావేమో?

వీధి గుమ్మంలో సైకిల్ చప్పుడైంది.

'ఏమిటి ఆయనప్పుడే వచ్చేశారా ... రారే ఈ టైము కి—బహుశా పోస్ట్‌మాన్ అయి వుంటాడు.'

సుజాత అనుమానాన్ని వాడి అలవాటైన కేక నిజంచేసింది.

నవ్వుతూ "మనియార్డరమ్మా చంద్రంగారికి" అన్నాడు.

# పారితోషికం

మంత్రవాది మహేశ్వర

వాడు నవ్వింది — మనియార్డరు కనుక ఓ రూపాయైనా యివ్వక పోతారా అనే ఆశతోటో, కొద్ది పరిచయం చొప్పునోకానీ వాడికదో తృప్తి- మనియార్డర్లు ఎన్నెక్కువగా వుంటే ఆ రోజు వాడికంత సంతోషం.

'ఎక్కడ్నుంచై వుంటుంది?'

'బంధువులైతే తీసుకోవడముండవచ్చును గానీ తమకే పంపడం జరగదు. స్నేహితుల్లో డబ్బు పుచ్చుకున్నవాళ్ళు ఎవరూ లేరే'— ఆ చిన్న సందేహానికి యిన్ని జవాబులు ఒకే సారొచ్చినా, 'పత్రికలనుంచే అయి వుంటుంది' అని ఆఖరున అనుకోవడం. అనుకున్నదే తడవుగా మనియార్డరు ఫారమ్‌పైన 'మాధురి' మాసపత్రిక అన్నదిచూసి లోపలికెళ్ళిపోయింది సుజాత.

పత్రికల్నుంచి అడపాతడపా వచ్చే పారితోషికాలను తీసుకోవడానికి చంద్రం వ్రాసిపెట్టి వుంచిన ఆథరైజేషన్‌లలోంచి ఒకటి పట్టుకొచ్చి యిచ్చింది.

డెబ్బై అయిదు.

'రెండుసార్లు లెక్కపెట్టినా అన్నే వున్నాయంటే వాడు సరిగా యిచ్చినట్లే. "మోసం చేస్తారు" అని కాకపోయినా డబ్బిచ్చిన వెంటనే అలా లెక్కపెట్టుకోవడం ఓ అలవాటు. ఆ లెక్కింపుకి తన బి. ఎ. మేథమెటిక్స్ ఏమీ పనిచేయలేదు. దానికనేమిటి అసలు చదివే చదువు దేనికి మహాసరిపోతోంది! అలా సరిపోక పోయినా కొన్నాళ్ళు ఓ ప్రైవేటు కంపెనీలో మూడొందల రూపాయలకి పనిచేసింది.

అయితే చంద్రమే "నువ్వు ఆ మూడొందలకి అంత కష్టపడడం నేను చూడలేను.

## పుస్తకం

గుమ్మంలోంచి బైటకి చూస్తే
గేదెలు ఆవులు మేకలు గాడిదలు;
కిటికీలోంచి అవతలికి చూస్తే
పువ్వులు చివుళ్ళు మొగ్గలు;



ఆకాశంలోకి చూస్తే
మెరుపులు మేఘాలు;
పుస్తకంలోకి చూస్తే
పూర్వం చూసినవన్నీ!

—డాక్టర్ బిరుదురాజు రామకృష్ణ

మానేసేయ్. ఎంతవస్తే అంతలోనే సరిపెట్టుకోగల మధ్యతరగతి బ్రతుకులు మనవి" అని తనని దగ్గరికి తీసుకున్నరోజు తనకి బాగా గుర్తుంది.

'ఇప్పుడు ఆయన మాత్రం చేస్తున్నదేమిటి? ఎమ్మెస్సీ కెమిస్ట్రీతో చేసి అడిటరుద్యోగం చేయడం లేదూ?'

చిల్లర లేదంటారన్న భయం చొప్పున కాబోలు పోస్ట్‌మాన్ అయిదు విడి రూపాయలు కూడా అందులో కలిపిచ్చాడు.

అటు—యిటూ రెండుసార్లు వేళ్ళమధ్య తిరిగొచ్చిన నోట్లకేసి నోరు తెరిచి చూడడం సుజాత చూడకపోలేదు. అయితే అడిగితేనే గానీ అమ్మయినా పెట్టదుగా.

"అమ్మా - చాయ్ పైసలు - రూపాయియ్యండమ్మగారు."

"చాయ్ రూపాయా.... యిదెప్పట్నుంచయ్యా. చాల్లే పెరుగుతున్న ధరలు చాలు గానీ నువ్వింకా యిలా పెంచేయకు" రూపాయి యివ్వాలా వద్దా అని కాస్త సందేహిస్తూనే నోటు వాడి చేతిలోకి జారవిడిచింది ఖర్చుచేయడం విషయంలో పొదుపరైన సుజాత.

సాయంకాలం చంద్రం ఆఫీసు నుంచి రోజూకంటే ఓ గంట ముందొచ్చేశాడు. చాలా డల్‌గా వున్నాడు కూడా. సుజాత ఉత్సాహం అతని డల్‌నెస్‌ని కనిపెట్టనివ్వ లేదు.

"ఏమిటో శ్రీవారు ఈవేళ అయిదు కాకుండానే వచ్చేశారు. సినిమాకి ప్లానేస్తు

కొచ్చారా.... ఈవేళ నేనో ఘనకార్యం చేశానండీ.... ఏమిటీ అనడగరేం—పోన్లెండి నేనే చెబుతాను. ఇంటిదగ్గరే వుండి. ఐమీన్ మీలా ఆఫీసుకి వెళ్ళకుండా సెవెంటీఫైవ్ రుపీస్ సంపాదించాను. ఏమిటండీ- ఏమైంది అలా వున్నారు."

"లేదు సుజాతా. నా ఫ్రెండు కృష్ణ మూర్తి లేడూ-ఆయన ఇన్స్పెక్షన్ పనుండి కాకినాడ వెళ్ళాడని చెప్పానుగా. అక్కడే



హార్ట్ఎటాక్ వచ్చి సడన్గా పోయాడని వార్త తెలిసింది. అందుకే గంట ముందొది లేశారు. పాపం పెళ్ళికావలసిన ఆడపిల్లలు యిద్దరున్నారు. మగపిల్లాడు అందరికంటే చిన్నవాడు-బాడ్లక్. చాలా చలాకీగా, సరదాగా మాట్లాడేవాడు...."నీ కథలు, నిన్ను చూస్తున్నదానికంటే ముఖ్యంగా నీరు వచ్చే పారితోషికాల్ని తలుచుకుంటే నాకు జెలసీగావుంది బ్రదర్" అనేవాడు. ఏమాటైనా ముఖంమీద ఖచ్చితంగా అనేసేవాడు. దాపరికం, కల్మషం లేని మనిషి...."

సుజాత ముఖంలో అంతకు ముందు విరిసిన ఆనందం మాయమైంది.

"మరి వాళ్ళ కుటుంబం గతి.... ఆఫీసు వాళ్ళు ఏం సహాయం చేయలేదా?"

"ఎవరు మాత్రం ఎంతవరకూ చేస్తారు చెప్పు. అయిదూ పది ఎవరికి తోచింది వాళ్ళిచ్చారు."

"ఏమండీ ఒకటడుగుతాను. మీరెదురు చెప్పరని నాకు తెలుసు."

"ఏమిటది?"

"ఎప్పుడూ పత్రికల్నుంచి వచ్చే పారితోషికాల్ని నాకు బహుమానంగా యిచ్చి ఏదైనా కొనుక్కోమంటున్నారుగా. ఈసారి ఈ డెబ్భైఅయిదూ వాళ్ళ కుటుంబానికి సహాయంగా అందజేద్దామండీ."

"సుజాతా !?"

"అవునండీ. ఏమంటారు?"

"అలాగే చేద్దాం."

చంద్రం ఆలోచనలతోబాటు, సుజాత ఆలోచనలు కూడా కృష్ణమూర్తి కుటుంబాన్ని గురించే.

* * *

సుజాత ఖాళీగా వుండి ఆలోచనల్లో పడినప్పుడు తన అదృష్టాన్ని పదే పదే తలుచుకుంటుంది.

సుజాత తరువాత యింకా పెళ్ళికెదిగిన ముగ్గురు చెల్లెళ్ళున్నారు. ఒక్కగానొక్క అన్నయ్య పడిస మాయలోబడి కన్నవాళ్ళకు వున్నా లేనట్టేఅనుకునేలా తయారయ్యాడు. డబ్బుసహాయం ఆశించకపోయినా, కనీసం మనిషికూడా కనబడటం మానేశాడు.తండ్రి కొచ్చే పెన్షను, కొద్దిపాటి ట్యూషన్లు కాలాన్ని బలవంతంగా వెళ్ళదీస్తున్నాయి.ఆ సమయంలో పైసా కట్నం ఆశించకుండా. పెళ్ళిఖర్చులు కూడా తనే భరించి ముందుకొచ్చాడు చంద్రం. పెళ్ళిచూపులకనొచ్చిన రోజు తండ్రి, "కట్నంయిచ్చి పెళ్ళిచేసేతాహతు ఆ భగవంతుడు నాకివ్వలేదు బాబూ" అని దీనంగా అన్నప్పుడు "చూడండి నారాయణరావుగారూ- నేను పెళ్ళి చేసుకోబోయేది సుజాతని. నాతో ఏడడుగులువేసి శాశ్వతంగా వుండిపోయేదీ సుజాతేగానీ మీరిచ్చే కట్నంకాదు. సుజాతను కోరుకోవడంలోనే నా స్వార్థం కనబడుతోంది. ఇంకా ఆ రంగు కాగితాలు కూడా తీసుకుని మరింత స్వార్థపరుణ్ణి కమ్మంటారా చెప్పండి" అన్న చంద్రం మాటలు యిప్పుడు వింటున్నట్టే వున్నాయి సుజాతకి.

* * *

చంద్రం వ్రాసే ప్రతి కథా సుజాత ఎంతో ఆసక్తితో చదవడం.సలహాలివ్వడం చేస్తుంటుంది. స్వతహాగా చంద్రం కాస్త పిరికివాడు కావడం చేతనేనేమో అతసురాసే కథల్లో ముగింపులు విషాదాంతాలే అవుతుంటాయి. కానీ సుజాతకి ఆ ధోరణి అంతగా నచ్చదు.

"ప్రియమిత్ర". మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో "ముగింపు మార్చరూ" అన్న చంద్రం కథకు ప్రథమ బహుమతి లభించింది.... పారితోషికం వెయ్యినూటపదహార్లు.

"ఏమండీ పత్రికకు పంపే ప్రతి కథా నాకు చూపిస్తారు కదా. మరి పోటీకి పంపిన ఈ కథ నాకు చూపించలేదేమిటండీ?" అని కాస్త మూతిముడిచి అడిగింది.

"అదా.... అదీ" — ఎటూ చెప్పలేక నసిగాడు.

"పోన్లెండి. మరిప్పుడు ఈ కథలు మాత్రం నాకెందుకు చూపిస్తున్నారు...." చూస్తున్న కథల్ని కోపంగా ప్రక్కన పెట్టింది.

"అది కాదు సుజీ—నేను వ్రాసే ప్రతి కథకీ మొదటి పాఠకురాలు నువ్వు. అంతే కాదు విమర్శకురాలివికూడా నువ్వే. అందుకని ఏ అభిప్రాయం ఏర్పరచుకోని ఈ కథని పోటీకి పంపాలనిపించింది. అదీ కాకుండా పంపిన కథది నీకు నచ్చని ముగింపే. వికలాంగుడైన ఓ వ్యక్తికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సరిగా అందక, అందుకోలేక పడ్డపాట్లు ..." యింకా చెప్పబోతుండగా—

"ఆపండి. చివరికి చావే గత్యంతరం చేశారు. అవునా....నాకు తెలుసండీ. తిరుగుబాటు కావాలండీ. అది ఈ సమాజంలో యెలాగో లేదు.ఒకచోట చెడు జరుగుతోందిఅనుకుంటుంటే మనకెందుకులే అనుకునే మనస్తత్వాలు."

"అదేమిటలా గంటావు. సమస్యలెటువంటివో, వాటి కారణాలేమిటో కథలో వున్నాయిగా."

"చాలదండి. సమస్యల్ని చూపించడం కాదండి. పరిష్కారం కూడా మీ దృష్టితో మీరే చెప్పాలి. నా దృష్టిలో డాక్టరు లాంటివాడేనండి రచయిత. రోగికి తగిలిన గాయాల్ని డాక్టరు మందులతో నయం చేస్తాడు. రచయిత సమాజానికి పట్టిన చీడను తన రచనలతో తొలగించడానికి ప్రయత్నించాలి. ఫలితం ఎలా వున్నా ప్రయత్నం జరగాలి."

"నువ్వు కథ చదవకుండా వాదిస్తున్నావు."

"చదివేసండీ. మీరు చూపించకపోయినా పోస్ట్ చెయ్యడానికిముందు మీరు డైరీలో పెట్టుకున్నప్పుడే చూశానండీ."

"నేనో విషయం అడుగుతాను. కోపం తెచ్చుకోకు. ఏం?"

"అడగండి"

"ఇంత గొప్ప సలహాలిస్తున్నప్పుడు నువ్వే ఓ కథ వ్రాసి ఏ పోటీకో ఎందుకు పంపకూడదు?"

"మీమీద సవాల్ చేస్తున్నట్లుగా వుంటుందేమో. భర్తమీద పోటీగా భార్య వ్రాస్తోంది అని నలుగురూ అనుకోరూ?"

"సుజాతా.... పిచ్చి సుజాత. సమాజం అన్నావు. తిరుగుబాటన్నావు వేడి వేడి మాటలు చెప్పావు.... చూశావా అప్పుడే నలుగురూ ఏమనుకుంటారో అంటున్నావు. అందుకే సుజీ వ్రాసేవన్నీ చేయలేం ! ఏదో వ్రాసేసి దేశాన్ని ఉద్ధరించేయాలన్న లక్ష్యం ఎంత మంది రచయితల్లో వుంది చెప్పు? నా కొచ్చే ఆలోచనలకి కాగితం మీద రూపం కల్పిస్తానే తప్ప నేను ఫలానా ధోరణికి చెందే రచయితనని చెప్పుకోను. ఎందుకు చెప్పుకోవడం. ఆ కోవకు చెందే రచయితలు ఆ ఆదర్శాలు పాటిస్తున్నారా— అందుకే నా మీద పోటీగా అన్న ప్రసక్తే లేదు. నీ ఆలోచనలు వేరు. నా ఆలోచనలు వేరు. ఏమంటావు?"

"మీరు చెప్పినదాంట్లో నిజం లేకపోలేదు" అంటూ చంద్రంతో వాదన రాకుండా చూసుకుంది.

ఇద్దరి అభిప్రాయాలు తూర్పు పడమరలైనా, అన్యోన్యత విషయానికొస్తే వాళ్ళనే చెప్పుకోవలసి రావడానికి కారణం యిద్దరిలోనూ మొండి పట్టుదల లేకుండా సర్దుకు



పోయే గుణం వుండటమే.

* * *

కష్టసుఖాల్ని మోసుకొస్తూనే కాలం కదిలి వెళ్ళిపోతోంది.

చంద్రంతో వాదనకు దిగినప్పుడల్లా సుజాతకి కథ వ్రాయాలన్న పట్టుదల పెరిగి పోతోంది.

స్వంత ఆలోచనలతో తనకు నచ్చిన విధంగా వ్రాసిన కథను 'పల్లవి' నిర్వహించిన సంక్రాంతి కథల పోటీకి పంపింది.

పంపేముందు పట్టుదల చెప్పనీయక పోయినా తరువాత చంద్రానికి చెప్పకుండా వుండలేకపోయింది.

"నాకు తెలుసు సుజీ. ఏదో ఒక రోజున నువ్వు వ్రాస్తావని. నీ తెలివి తేటలమీద, పట్టుదల మీదా నాకు నమ్మకం వుంది. అవునూ పోటీలో వచ్చే పారితోషికాన్ని ఏం చేస్తావు"— అన్నాడు సరదాగా.

ఇంతలో పక్కింటి కుర్రాడు "అంకుల్ అంకుల్ మీకు లెటరొచ్చింది.... కూ చుక్ చుక్" అంటూ రైలుబండి శబ్దంచేసుకుంటూ వచ్చి యిచ్చాడు.

"ఒరేయ్ యిలారా...." పిలిచాడు. ముందురోజున తీసుకొన్న వారపత్రికను యిచ్చేద్దామని.

"ఈ రైలుబండి ఎక్కడా ఆగదు. ఎక్స్‌ప్రెస్" పరిగెత్తుతూనే అన్నాడు వాడు.

"పడి పోతావ్ జాగ్రత్త" అనడం పూర్తికాకుండానే కాలుజారిపడ్డాడు.

లేపదీసి. "చెప్పానా" అన్నాడు చంద్రం.

రాగం తీస్తూ వెళ్ళిపోయాడు.

"ఎక్కడ్నుంచి" సుజాత ఆతృత.

"మీ అమ్మగారి దగ్గర్నుంచి" సుజాత చేతికిచ్చాడు.

చింపి చూసింది....

అమ్మాయి సుజీ.

కులాసాగా వున్నావా.... అల్లుడుగారు పంపిన వెయ్యి రూపాయలు అందాయి. ఆయనకు మేం పెట్టాల్సింది పోయి మేమే ఆయన దగ్గరనుంచి యిస్తున్నా వద్దనకుండా పుచ్చుకుంటున్నందుకు సిగ్గుగావుంది. కానీ అవసరం అలాంటిది. చెల్లాయి కళ్యాణికి రాజమండ్రి సంబంధం ఖాయమైంది. ఆ వివరాలన్నీ నీకు యిదివరలో వ్రాసివవే. వచ్చేనెల రెండవవారంలో మంచిముహూర్తాలున్నాయట. అంత యెక్కువ వ్యవధి లేదనుకో. కానీ జాతకాలమబట్టి కుదిరే ముహూర్తాలు అప్పుడేనట. పెండ్లి పత్రికలు యింకా కొట్టించలేదు. అల్లుడుగారికి శలవిచ్చిందైతే మీ మ్రైనా వెంటనే బయలు దేరిరా. నాన్నగారు మరీ మరీ వ్రాయమన్నారు. బుజ్జిగాడు బాగా అల్లరి పెడుతున్నాడా?

—ఇట్లు
జానకి




ఉత్తరం చదివిన సుజాత మూతి ముడిచింది.

"నువ్వు చదువుకుంటూ వెళ్ళిపోతేఎలా మీ అమ్మ నాకు చూపించద్దని వ్రాసిందా" చిలిపిగా అన్నాడు.

"ఇంకా నే చదివి చెప్పడానికేముంటుంది. మీ ఘనకార్యాలే వర్ణిస్తూ వ్రాసింది."

"ఏమిటి సుజీ ఆ కోపం" దగ్గరికి లాక్కున్నాడు.

"ఏం నాకు చెప్పకూడదా. పోటీలో కథకొచ్చిన డబ్బుగురించి అడిగినప్పుడు కూడా ప్రెండుకి యిచ్చాసనాన్నరే- మా చెల్లెలి పెళ్ళికోసం పంపినట్లు చెప్పలేదేం?"

ఏం చెప్పాలో తోచక ఏదో చెప్పబోయాడు.

"మీరింకేం కప్పిపుచ్చడానికీ ప్రయత్నించకండి. ఏం నేనేమన్నా వద్దంటాననా. మీ మాటకు ఎదురు చెప్తాననా."

క్షణికమైన సుజాత కోపం చంద్రం కౌగిలిలోనే చల్లారిపోయింది.

కళ్ళు సంజాయిషీలు చెప్పుకున్నాయి.

పెదవులు సమాధాన పరచుకున్నాయి.

* * *

సాయంకాలమే ప్రయాణమైనా సుజాత ఆలోచిస్తూనే వుంది.

'నేవన్నా, నావాళ్ళన్నా ఎంత ప్రేమ ఆయనకి! నిజంగా అటువంటి భర్త దొరకడం అదృష్టం. కఠినంగా మాట్లాడినా ఎంత తేలిగ్గా తీసుకుంటారు.

ఎక్కడ్నుంచి ఎంత డబ్బొచ్చినా తన కోసం ఎప్పుడైనా ఖర్చు చేసుకున్నారా. ఊహుఁ.

ఆయన మంచి ఖరీదైన బట్టలు కుట్టించుకుని ఎన్నాళ్ళయింది?

ఏదైనా కొనాలంటే తన కోసమైతే ఖరీదు కనిపిస్తుంది. అదే నా కోసమైతే....

ఆయన నాకిన్ని చేస్తున్నారు.

నేను ఆయనకి ఏం చేయగలుగుతున్నాను....?

'అదే ఉద్యోగం చేస్తున్నట్లయితే వచ్చే జీతంతో ఆయనకు కావలసినవి కొనిచ్చేదానిని.

నాకు ఆస్తిపాస్తులుంటే ఆయన పని ఎంత దర్జాగా వుండేది. ఆ సైకిలదీ అవతల పడేసి హాయిగా ఏ స్కూటరో....

కాని, నా ఆలోచనలూ అవీ ఆయనకి తెలిస్తే ఎంత కోపం వస్తుందో.

పాపం ఎంత కోపం వస్తేమాత్రం ఏం లాభం....?

పెనంమీది నీటిబొట్టులా యిట్టే మాయమవుతుంది....

'ఏమైనా నే పంపిన పోటీకథ "పారితోషికం"కి బహుమతి రావాలి. రెండో బహుమతి కూడా కాదు. మొదటి బహుమతి వెయ్యిరూపాయలు.... దాంతో ఆయనకు డ్రెస్సులు నేను సెలక్టుచేయాలి....'

ఆలోచనలు తెగడంలేదు.


"సుజాతా."

ఉలిక్కిపడింది చంద్రం పిలుపుకి.

"ఏమిటి? తయారవకుండా అలా నే కూర్చున్నావు. ట్రైను టైమవుతోంది."

"ఏమండీ మిమ్మల్ని వదిలి వెళ్ళనండి. లేదంటే మీరూ రండి."

"ఏమిటి చిన్నపిల్లలా. నేను అన్నేసి




రోజులు శలవు పెడితే ఎలా కుదురుతుంది. అయినా నాలుగు రోజులు ముందే వస్తానన్నాగా. ఇప్పటికే ఈ ఆలస్యానికి మీ అమ్మ అల్లుడు అమ్మాయిని వదల్లేదు అని తిట్టుకుంటూంటుంది వద వద...."

ఆటో రైల్వేస్టేషన్‌వైపు పరుగుతీసింది.

* * *

వీధి గదిలో కూర్చుని వారపత్రిక తిరగేస్తున్న చంద్రం పోస్ట్‌మాన్ తలుపు సందులోంచి తోసేసిన కార్డును తీసుకుని చూశాడు.

సుజాత వాళ్ళమ్మ దగ్గర్నుంచి.

అల్లుడుగారికి—

క్షేమమని తలుస్తాను. అమ్మాయి వెంటనే బయలుదేరి పోయివుంటే సరేసరి. ఎందుకంటే కళ్యాణిపెళ్ళి ఆర్నెల్లవతలకి వాయిదా పడింది. పెళ్ళికొడుకు తండ్రికి సీరియస్‌గా వుందిట. ఈ విషయం వుత్తరం వ్రాసేశాక తెలిసింది. పత్రికలు పంచకముందే ఈ విషయం తెలిసినందుకు మాపటుకు మేము మంచే జరిగిందనుకుంటున్నాం.

ఇట్లు, జానకి.

రెండు రోజులు కూడా మించని ప్రయాణంగల ఊరినుంచి ఓ కార్డుముక్క రావడానికి వారం పైన పట్టింది.

అదే ఏ ఇంటర్వ్యూ కాలో.... అప్పాయింట్‌మెంట్ ఆర్డరో అయితే—

"దేశం" ఒక్క ధరల విషయంలోను అవినీతి విషయంలోనే వేగంగా పరిగెడుతోంది." అనుకున్నాడు— ఆ క్షణంలో తట్టిన ఓ ఆలోచనకు కాగితంపైన రూపం యివ్వడానికి వెడుతూ.

* * *

అప్పుడే తెలిసిన ఆ వార్త చంద్రాన్ని కదిలించి వేసింది. నమ్మలేకపోయాడు.

'తన సుజాత వెళ్ళిన ట్రైనుకి ఏక్సిడెంటా ఇంపాసిబుల్-' వెంటనే బయలుదేరాడు.

వార్త నిజమని కళ్ళముందు పరిస్థితి కంటతడి పెట్టిస్తోంది.

అడుగులు పడడంలేదు.

'తన సుజాత ఎక్కడ ?'

అంతా జనం.

ఏడుపులు, రక్తం మడుగులు.

చిందరవందరైన బోగీలు.

బోగీల క్రింద నలిగిపడ్డ దేహాలు.

ప్రాణాలుండి కొన్ని.... లేనివికొన్ని.... వుండీ లేనట్టే అనిపించేవి మరికొన్ని.

కావలసినవారు కూడాగుర్తుపట్టలేని స్థితిలోఎన్నో.

ఏమీ తోచని పరిస్థితి....ఎటూ కదల్లేని పరిస్థితి.

రేపో మాపో పెళ్ళి కావలసినవాళ్ళు.... పెళ్ళయి భర్తలకు భార్యలకు వాకరికొకరు దూరమైతేయిద్దరూ కన్న బిడ్డలకు కన్నీళ్ళు మిగిల్చినవాళ్ళు.

డాక్టర్లు, పోలీసులు, సేవాసంస్థల్వారైల్వే సిబ్బంది ఎవరికివారు సహాయపడుతున్నారు.

అంత అటువంటి పరిస్థితుల్లోనూ—

"ఇంత పెద్ద ఆక్సిడెంట్ ఈ మధ్య కాలంలో జరగలేదు. ట్రైన్ పెద్ద స్పీడ్‌లో ఏం వెళ్ళటంలేదట కూడా. మరి పట్టాలెలా తప్పిందో...." అనుకుంటూ చేతులు కట్టుకుని చూడ్డానికొచ్చిన పెద్దమనుషులూ వున్నారు.

ఇదే సమయమని చనిపోయినవారి ఒంటిమీది బంగారు వస్తువుల్ని జేబులోకి ఎక్కిస్తున్న వాళ్ళు వున్నారు.

స్మశానంగా మారిన ఆ ప్రదేశంలో....

చంద్రం మరో నాలుగడుగులేశాడు.

దూరంగా ఒరిగిపోయిన బోగి క్రింద

## మరాఠీవంటు 'చిరుమొరె'

**కావలసిన వస్తువులు :—**

అటుకులు : 1 కిలో, వేయించిన బఠానీలు— 125 గ్రాములు, వేయించిన శనగపప్పు— 125 గ్రాములు, నువ్వుపప్పు— 6 చెంచాలు, కొబ్బరికురిడి— 1 చెక్క, వేరుశనగపప్పు— 125 గ్రాములు, జీడిపప్పు— 125 గ్రాములు, ఆవాలు— ఉప్పు, కారం, మినప్పప్పు, కరివేపాకు—కొంచెం కొంచెం.

**తయారుచేసే విధానం :**

మొదట మూకుడులో అటుకులు పోసి వేయించాలి. కుంపటిలో సన్నసెగ ఉంచుకోవాలి. వేరుశనగపప్పు వేయించి పొట్టుతీసుకుని ఉంచుకోవాలి. ఎండుకొబ్బరి చిన్నచిన్న ముక్కలుగాకోసిఉంచుకోవాలి. బఠానీలు, శనగపప్పుకూడా శుభ్రంగా ఏరి ఉంచుకోవాలి. మూకుడులో కొంచెం నూనె ఎక్కువవేసి ఆవాలు,మినప్పప్పు పోపు చేసుకోవాలి. పోపులోనే కరివేపాకు, మిరపకాయల పొడి వేసి దింపుకోవాలి. ఒక పళ్ళెంలో ఈ వేయించిన అటుకులు, బఠానీలు, జీడిపప్పు, శనగపప్పు, ఎండుకొబ్బరి ముక్కలు అన్నీ గుచ్చెత్తుకోవాలి. అందులో వాటికి తగినంత ఉప్పు, పోపువేసి బాగా చేతితో కలపాలి. నువ్వులపప్పు దోరగా వేయించి కలపాలి. ఇంకా మనకు ఓపికవుంటే పేలపిండి వడియాలు వేయించి ముక్కలుచేసి కలుపవచ్చు. ఈ విధంగా తయారయిన మిక్చర్‌నే "చిరుమొరె" అంటారు.

—పి. సుగుణ

సుజాతని సుజాత అని ఎప్పటికో కనుక్కోగలిగాడు. కనిపించగానే ఆనందం.

కాని—

'కానీ....

సుజాత తననింక కళ్ళు తెరిచి చూడదు.'

తలకి పెద్ద గాయం. కాళ్ళు రెండూ కూడా పోయాయి.

గుండె చెదిరిపోయింది.

కుప్పలా కూలిపోయాడు.

ఒకళ్ళ పరిస్థితిని మరొకరు గుర్తించి ఓదార్చేవాళ్ళు ఎవరూ లేరక్కడ. అక్కడికొచ్చిన వారందరి పరిస్థితీ అలాగే వుంది.

కనబడని దేవుడిని కసితీరా తిట్టాడు.

ప్రయోజనం—శూన్యం.

'బుజ్జిగాడేడీ—?

ఎక్కడ....కనుక్కోవడం ఎలాగ.'

మరుసటి రోజు తెలిసింది. బుజ్జిగాడికి ప్రమాదం ఏమీలేదని ఏవో చిన్న గాయాలు తప్పితే—

* * *

చంద్రం తమ పెళ్ళినాటి ఫొటో ఆల్బమ్ చూస్తున్నాడు.

కళ్ళ ముందుకురాని సుజాతని చూడాలంటే యిక మిగిలినవి ఆ ఫొటోలే.

సుజాత పోటీకని పంపిన 'పారితోషికం' కథ వెనక్కి తిరిగొచ్చింది.

కవరు మీద సుజాత చేతివ్రాతని చూస్తూనే తన నుదుటి వ్రాతను గురించి ఆలోచనల్లో పడ్డాడు.

ప్రక్కవాళ్ళు పెద్దగా పెట్టిన రేడియో లోంచి ప్రాంతీయ వార్తలొస్తున్నాయి....

"రైలు ప్రమాదంలో మరణించినవారి సంఖ్య పదిహేను దాకా వుండొచ్చునని భావిస్తున్నారు. గాయపడినవారిని వెంటవెంటనే ఆస్పత్రుల్లో చేర్చడం జరుగుతోంది. మంత్రిగారు ప్రమాదం జరిగిన స్థలానికి వచ్చి స్వయంగా చూసి తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. చనిపోయినవారి కుటుంబాలకి మూడొందల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు..."

జీవంలేని ఓ నవ్వు పెదవిపైన కదిలితే, ఫలితంలేని ఒకన్నీటిబొట్టు—గతాన్ని తవ్వితే వచ్చేది యికనుంచి నేనే—అన్నట్టు బయటికొచ్చి, కంటిక్రింద చారను చేస్తూ, జారి ఆల్బమ్‌లోని సుజాతను ముద్దుపెట్టుకుంది.

ఆతడి కళ్ళలో సుజాత మసగ్గా కనిపిస్తోందిప్పుడు.

## స్వప్నంలో స్వప్నం

నేను
పూల కష్టార్జితాన్ని
దొంగల దోపిడీ చేస్తోన్న
కోరల సీతాకోకచిలుక నిజాన్నా ?
ఏమో ! మరి !

నేను
పూ తేనెల్ని
హాడుపుగా పీలుస్తున్నట్లు
తియ్యని కలలు కనే
రంగుల సీతాకోకచిలుక నిషానా ?
సదసత్ సంశయం !

నేను
ఒకానొక సీతా కో. చి.
కంటున్న
సుదీర్ఘ బృహత్ స్వప్నంలో
తేనె జుర్రుతూ ఒక్కక్షణం
కనిపించి కనుమరుగైన
సీతాకో. చిలకనా?
త్వమేవాహం! త్వమేవాహం!
నేను నిజాన్నా ? నేను నిషానా ?
నేను స్వప్నాన్నా ?
నేను స్వప్నంలోని స్వప్నాన్నా ?

['ఇస్మాయిల్' అనే పేరు పెట్టుకున్న ఒకానొక సీతాకోకచిలుకకు అపాలజీస్ తో]

—శివసాగర్


# ఇది మీకు చాలా ఉపయోగం

మీ నిత్య వ్యవహారాలకు 'వ్యవహారదర్శిని' అనే తెలుగుపుస్తకం చాలా ఉపయోగం. అందులో స్థిరాస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, స్థిరాస్తి ఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికెవరి వద్ద ఎలా లైసెన్సు తీసుకోవాలి, వివిధ జాతుల వివాహ, విడాకుల నిబంధనలు, స్త్రీ పురుషుల ఆస్తి హక్కులు, ఎవరితోనైనా ప్రమాదం రాబోతే పోలీసు రక్షణకు ఎవరికెలా వ్రాయాలి. ప్రభుత్వ ఉచిత ఇండ్ల స్థలాలు పొందటానికి ఎవరికెలా అర్జీ శాస్త్రప్రకారం వ్రాసి పంపుకోవాలి, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు ఎలా వ్రాయాలి వాటి వివిధ నమూనాలు, అనేక చట్టాల వివరాలు ఇలాంటివెన్నో మీకు ఉపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. 300 పేజీల పుస్తకం. ధర రూ. 12. పోష్టు ఖర్చులదనం. దేశసేవ ప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగళరావు నగరు వద్ద, హైదరాబాదు-500890 కు ఉత్తరం వ్రాసి మీ ఉపయోగానికో పుస్తకం వి.పి. పోష్టుద్వారా పొందండి.